76

ధారావాహిక



# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల

మత్తి భానుమూర్తి

99893 71284

**జరిగిన కథ :** సైనికులను యుద్ధానికి మానసికంగా సమాయత్తం చెయ్యడంపైనా దృష్టిపెట్టాడు జాయపుడు. అందుకోసం 'ప్రేరణ' నాట్యాన్ని మరింత మెరుగుపరచాలన్న ఆలోచన చేశాడు. అటు గజతంత్రం.. ఇటు ప్రేరణ నృత్త తంత్రం! అదే సమయంలో స్థపతి రామప కోరిక మేరకు కాకతితో కలిసి శిల్పాల రూపకల్పనలోనూ సాయపడుతున్నాడు. ఓరోజు అనుకోకుండా కాకతి పల్లకిబోయలు రాలేదు. దాంతో ఆమె జాయపుడి అశ్వాన్ని అధిరోహించింది.

ఇద్దరూ ఓ అశ్వంపై వెళ్లడం.. ఇద్దరికీ కొత్త అనుభవం.

ఆ దగ్గరితనం శిల్పభంగిమల కంటే మరింత సన్నిహితంగా ఉంది. శిల్పశాలలో పనిపూర్తయ్యాక ఆ రాత్రి ఇద్దరూ పురనివాసం వద్దకు వచ్చారు.

ఏకాంతం.. నిశ్శబ్దం! అందులో యవ్వనోల్బణంలో కొట్టుమిట్టాడుతున్న మిథునం. ఓ అందాల రాజకుమారుడు.. మరో పిచ్చెక్కించే శిల్పభామిని!

పగలంతా తక్కువ ఆహార్యంతో అత్యంత దగ్గరగా మిథున భంగిమలో నిలబడ్డ ఆత్మీయజంట. ఇద్దరి శరీరాలు కోరికల నాగుబాముల్లా బుసకొడుతున్నాయి. మాటలు లేవు. ఇతరేతర అనవసర ప్రసక్తులు అసలే లేవు. ఉన్నది శరీరాల ఉన్మత్త ప్రకంపనలే! ఆమెలో కొంటెదనం ప్రవేశించింది. అది ఉపరతి లాంటిది.

శిల్ప కర్మశాలలో అలంకరించుకున్నట్లు వోణి తీసివేసి, లంగాను పైకిలాగి మోకాళ్లవరకూ ఉంచి.. బొడ్డు కనిపించేలా నడికట్టుకు కట్టింది. వోణి కేవలం శిల్పభంగిమలా స్తనద్వయం మధ్యగా నిలువుగా సాగలాగి ఒంటికి చుట్టింది. ఆమె వేగంగా చేస్తున్న ఆ క్రియ అంతా విభ్రమంగా చూస్తున్నాడు జాయపుడు.

తర్వాత చొరవగా జాయపుని కంచుకం విప్పేసింది. అతని పంచెను లాగబోయింది. కానీ, జాయపుడు అడ్డుపడి ఆమెలా తను కూడా శిల్పభంగిమలకు సమాయత్తమైనట్లు పంచెను తొడలవెంట తిరిగి కట్టి గోసె బిగించాడు.

ఇద్దరూ ఇప్పుడు మిథునశిల్పాల్లా భంగిమలో నిలుచున్నారు. గబుక్కున ఇద్దరూ యుగళగీతంలా నవ్వారు.

దగ్గరగా వచ్చిన బుగ్గలు మాటలులేని భాషలో ఏవో చెప్పుకొన్నాయి. లత్తుకలద్దిన అధరాధరాలు కలబడటానికి సమాయత్తం అవుతున్నాయి. తాకీతాకకుండా తాకుతున్న ఎదురొమ్ములు సున్నితంగా, ఆర్తిగా ఘోషిస్తున్నాయి. తొడలు రాచుకుంటున్నాయి. మోకాళ్లు పలకరించుకుంటున్నాయి. తాకిన ప్రతి భాగాన్నుంచీ ఇద్దరి చేతులూ పాఠాలు నేర్చుకుంటున్నాయి. అతని చేతుల్ని ఆమె అలవోకగా తన కిందిభాగం వైపు పొమ్మని చూపుతో గసిరింది. వినమ్రంగా పాటించిన జాయపుడు అక్కడ తడబడ్డాడు. కంగారుతో తాండవనృత్యం చేశాయి అతని చేతులు. కామోద్రేకంతో అరమోడ్పులయ్యాయి ఆమె కన్నులు. తర్వాత ఇద్దరి నడక శయనాగారం వరకూ.. ఆపై శయ్యాతల్పం వరకూ ఒక్కటై సాగింది. ఆమె ఒరుగుదిండ్లు దగ్గరికి లాక్కుని.. చేతులు వెనక్కు ఎత్తి పెట్టి, మెల్లగా అతనికి వెన్నెల పరుపయ్యింది. అతని శరీరం అతని మాట విననట్లు బాహుమూల రుచి పీలుస్తూ ఆమెపైకి ఎగబాకింది. ఆ రాత్రి నిదురించారో లేదో వారికే ఎరుకలేని రాత్రయింది.

మరునాడు శిల్పశాలలో ఏదో భంగిమ. ఏదేదో గుర్తొచ్చి నవ్వారు ఇద్దరూ రమ్యంగా.. శబ్ద రాహిత్యంగా!

ఎర్రెర్రని కన్నులు అలా ఎందుకున్నాయని ఎవరో అడిగినప్పుడూ.. నీలికలువ పూరేకుల్లా ఉన్న ఆమె కనురెప్పలు సిగ్గుపడి కిందికి వాలగా, మళ్లీ నవ్వారు. ఆ నవ్వులు వారి బుగ్గల్లో పూచాయి ఎర్రెర్రగా! హాలుని